

ప్రజా రవాణా వ్యవస్థలో డ్రైవర్ల పాత్ర కీలకం

భగత్‌నగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రజా రవాణా వ్యవస్థలో డ్రైవర్ల పాత్ర కీలకమని ఆర్టీసీ జోనల్ హాస్పిటల్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏవీ గిరిసింహారావు అన్నారు. గురువారం కరీంనగర్ ఆర్టీసీ ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన నియమితులైన డ్రైవర్లకు ప్రత్యేక ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించారు. ప్రజారవాణా సంస్థలో డ్రైవర్లు మరింత బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. వ్యసనాలకు దూరంగా ఉంటూ ఏకాగ్రతతో అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ఆర్టీసీ వైద్యులు డాక్టర్ వసుధ, డాక్టర్ శివ పాల్గొన్నారు.

నేడు మిలాద్ ఉన్ నబీ

కరీంనగర్ కల్చరల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : మానవాళికి తన బోధనల ద్వారా మహోపకారం చేసిన మహమ్మద్ ప్రవక్త జన్మదినమే మిలాద్ ఉన్ నబీ. నబీ అంటే ప్రవక్త, మిలాద్ అంటే అవతరించిన రోజు. ముస్లింలు శుక్రవారం ఆయన జన్మదినాన్ని మిలాద్ ఉన్ నబీగా జరుపుకుంటారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మసీదుల్లో ప్రార్థనలు, సందేశాలు జరగనున్నాయి. మసీదులను విద్యుత్ దీపాలతో అలకరించారు. ఆధ్యాత్మిక ప్రసంగాలకు ఏర్పాటు చేశారు. మతసామరస్యం, సౌభ్రాతృత్వం, శాంతి, ఐక్యతలను, వినాయక నిమజ్జనాన్ని దృష్టిలో ఉంచుకొని మత పెద్దల సూచన మేరకు శుక్రవారం జరగాల్సిన ర్యాలీ 8వ తేదీకి వాయిదా వేశారు.

13న జాతీయ లోక్ అదాలత్‌లు

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి వెంకటేష్



కరీంనగర్ లీగల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సం స్థల ఆదేశాలతో ఈ నెల 13న జిల్లావ్యాప్తంగా అన్ని కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్‌లు నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి వెంకటేశ్ తెలిపారు. రాజీ చేయ దగిన క్రిమినల్, సివిల్ కేసులతోపాటు కుటుంబం సంబంధం, మోటార్ వెహికిల్ చట్టం సంబంధించిన కేసులు, చెక్‌బౌన్స్, బ్యాంకు, చిట్‌ఫండ్, వినియోగదారుల ఫోరంకు సంబంధించిన కేసులను ఇరుపక్షాల సమ్మతితో పరిష్కరించనున్నట్లు తెలిపారు. లోక్ అదాలత్‌కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా రాజీ చేయదగిన క్రిమినల్ కేసులు 2,525, సివిల్ కేసులు 215ను గుర్తించి కక్షిదారులకు నోటీసులు పంపించామన్నారు. లోక్ అదాలత్‌లను కక్షిదారులు వినియోగించుకుని కేసులను రాజీద్వారా పరిష్కరించుకోవాలని ఆయన ఈ సందర్భంగా ఆయన సూచించారు.

ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

భగత్‌నగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ సిబ్బందిని ఆదేశించారు. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీపీ, షుగర్‌తో బాధపడుతున్న వారు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మందులు ఆరోగ్య కేంద్రంలో తీసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో పీఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా, వైద్యాధికారి డాక్టర్ నజీమా సుల్తానా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన బీమా వారోత్సవాలు

భగత్‌నగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జాతీయ బీమా సంస్థ ఎల్ఐసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీమా వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. డివిజనల్ కార్యాలయంలో నిర్వహించిన ముగింపు సమావేశంలో ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ శివనాగప్రసాద్ మాట్లాడుతూ బీమా వారోత్సవాలను అధికారులు, ఏజెంట్లు కలిసికట్టుగా విజయవంతం చేశారన్నారు. ఎల్ఐసీ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా డాక్టర్ విజయలక్ష్మి వ్యవహరించడం విశేషమన్నారు. రెండో రోజు మెడికల్‌క్యాంపు, ర్యాలీ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ సోమశేఖర్, సేల్స్ మేనేజర్ రాజేష్‌ఖన్నా, డివిజనల్ మేనేజర్లు నారాయణ, స్రవంతి, రఘు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శివనాగప్రసాద్

వినాయకా.. దయుంచయ్యా

● నేడు నిమజ్జనం ● టవర్‌సర్కిల్ వద్ద ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పూజలు


మానకొండూర్ చెరువు వద్ద ఏర్పాట్లు

కరీంనగర్ కల్చరల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): వినాయక నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నిమజ్జనోత్సవాన్ని నిర్వహించనున్నారు. తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణనాథుడు మేళ తాళాలు, డప్పు వాయిద్యాలు, కోలాటాలు, భజనలు, నృత్యాల మధ్య శోభాయాత్రగా తరలి వెళ్లనున్నాడు. గణపతి బొప్పా మోరియా, గణేశ్ మహరాజ్ కీ జై, జై గణేశా.. జైజై గణేశా అంటూ నినాదాలు చేస్తూ భక్తి ఉత్సాహంతో ప్రజలు శోభాయాత్రలో పాల్గొననున్నారు.


మానకొండూరు చెరువు వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

నిమజ్జనానికి విగ్రహాలను త్వరగా తరలించాలి
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

మానకొండూర్: వినాయక నిమజ్జనానికి విగ్రహాలను త్వరగా తరలించాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. మానకొండూర్ చెరువు కట్ట వద్ద జరిగే నిమజ్జన ఏర్పాట్లను ఆయన గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో కంటే ఈసారి గణేష్ మండపాల సంఖ్య పెరిగిందన్నారు. చిన్న పిల్లలు కూడా గల్లి గల్లికో గణేష్ మండపాన్ని ఏర్పాటు చేసుకుని ఉత్సవాలను నిర్వహించడం సంతోషదాయకమన్నారు. నిమజ్జన కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేసి అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ వై. సునీల్‌రావు, ఆర్డీవో మహేశ్వర్, ఏసీపీ విజయ్‌కుమార్, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవో వరలక్ష్మి పాల్గొన్నారు.

టవర్‌సర్కిల్ వద్ద పూజలకు ఏర్పాట్లు..

ప్రతి వినాయకుడు టవర్ సర్కిల్ వద్ద పూజలు అందుకొని నిమజ్జ నోత్సవానికి తరలి వెళ్లడం ఆనవాయితీ. హిందూ ఉత్సవ సమితి, వీహెచ్‌పీ ఆధ్వర్యంలో పూజలకు ఏర్పాట్లు చేయగా పాత బజార్ నుంచి వచ్చే ఒకటో నంబర్ వినాయకుడు తొలి పూజలు అందుకోనున్నాడు. మండపాల వద్ద మధ్యాహ్నం 12 గంటల వరకు పూజలు, ఏర్పాట్లు పూర్తి చేసుకొని 5 గంటల వరకు టవర్‌సర్కిల్‌కు వినాయక ప్రతిమలు తరలనున్నాయి.

ఆనవాయితీకి అర్ధశతాబ్దం...

కరీంనగర్‌లో వినాయక నిమజ్జనోత్సవానికి చెప్పుకోదగిన విశిష్ట స్థానం ఉంది. నగరం నడిబొడ్డున ఉన్న నాటి టవర్ సర్కిల్ ద్వారా అన్ని వినాయక మూర్తులు నిమజ్జనానికి తరలి వెళ్లే ఆనవాయితీకి అర్ధ శతాబ్దానికి పైగా చరిత్ర ఉంది. 52 సంవత్సరాలుగా పాతబజార్ హనుమాన్ ఆలయంలో నెలకొల్పే వినాయకుడికి ఒకటో నంబరు కేటాయించి, ఆ మూర్తికి పూజలు జరిపాకే ఇతర ప్రాంతాల వినాయకులను తరలిస్తారు. తొలి వినాయకుడికి కలెక్టర్ పూజలు నిర్వహిస్తారు. 1984లో వీహెచ్‌పీ హిందూ ఉత్సవ సమితిని ఏర్పాటు చేసింది. ప్రతీ యేటా సమితికి ఓ నూతన అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. నగరమంతా తిరిగి ఉత్సవ కమిటీ నిర్వాహకులను కలసి విగ్రహాలకు నంబర్లు కేటాయిస్తారు. మొదట్లో వందల సంఖ్యలో మాత్రమే వచ్చే వినాయకమూర్తులు, తర్వాతతర్వాత కాలంలో వేల సంఖ్యకు చేరాయి.


బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు

వినాయక నిమజ్జనోత్సవానికి విస్తృత ఏర్పాట్లు

కరీంనగర్ టౌన్: కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మానకొండూర్, కొత్తపల్లి చెరువులతోపాటు చింతకుంట ఎస్సారెస్పీ కెనాల్‌లో నీరు అధికంగా ఉండడంతో ఎలాంటి సంఘటనలు జరగకుండా రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్, పోలీస్ కమిషనర్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గురువారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, స్థానిక ఎంపీ బండి సంజయ్ కుమార్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. నగరపాలక సంస్థ సిబ్బంది, కార్మికులు నిమజ్జన ప్రాంతాల్లో నిర్వాహకులకు సేవలందించే విధంగా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి శోభాయాత్ర, గణేష్ నిమజ్జనోత్సవం కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి.

మానకొండూర్ : మానకొండూర్ పెద్ద చెరువులో శుక్రవారం జరిగే గణేష్ నిమజ్జనానికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. చెరువు కట్టపై విద్యుత్ స్తంభాలు, ఇరువైపులా బారికేడ్లు అమర్చారు. విరలేశ్వర ఆలయం ఎదుట గుంతలు ఉండడంతో మట్టితో చదను చేశారు. కరీంనగర్- వరంగల్ ప్రధాన రహదారి పక్కన ఉన్న చెట్ల కొమ్మలను నరికివేశారు. అగ్నిమాపక వాహనం, గజ ఈతగాళ్లు, రెస్క్యూటీం అందుబాటులో

మిగతా 6వ పేజీలో


కొత్తపల్లి చెరువు వద్ద ఏర్పాటు చేసిన లైట్లు

ఈవీఎం గోదాం తనిఖీ

కరీంనగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను గురువారం అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటి కప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్స్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవీఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల ప్రతినిధులు మడుపు మోహన్, సత్తినేని శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, బర్కత్ అలీ, కళ్యాడపు ఆగయ్య, సిరిసిల్ల అంజయ్య పాల్గొన్నారు.

పత్తి రైతుల కోసం
కపాస్ కిసాన్..
● కొనుగోళ్ల కోసం ప్రత్యేక యాప్
● ఏర్పాటు చేసిన సీసీఐ
4

గుంతలమయంగా
లో లెవల్ వంతెన
● ఇబ్బందుల్లో వాహనదారులు
4

నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

● అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి ● పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సూచించారు. గురువారం హుజూరాబాద్ ఏసీపీ కార్యాలయంలో పోలీస్, విద్యుత్, వైద్య, మున్సిపల్, అగ్నిమాపకశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిమజ్జన ప్రదేశాల్లో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా బారికేడ్లు, సరైన లైటింగ్, క్రేన్లు, అదనపు డ్రైవర్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే సహాయం అందించేందుకు ఈతగాళ్లను, లైఫ్ జాకెట్స్‌తో పాటు మొబైల్ బైక్‌లను ఫైర్ అధికారులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. నిమజ్జన ప్రదేశాల్లో ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులకు సూచించారు. ఊరేగింపు జరిగే మార్గాల్లో, నిమజ్జనం పూర్తయ్యే వరకు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని తెలిపారు.

● హుజూరాబాద్/జమ్మికుంట రూరల్: వినాయక నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సీపీ గౌస్ ఆలం అధికారులకు సూచించారు. హుజూరాబాద్ పట్టణంలోని ఎస్సారెస్పీ కెనాల్, జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువులను గురువారం సీపీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి మండపాల నిర్వాహకులను త్వరగా వినాయ నిమజ్జనానికి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం జరిగే స్థలంలో అగ్ని మాపక సిబ్బందితో పాటు అత్యవసర చికిత్సలు అందించేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా అధికారులు ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏసీపీ శ్రీనివాస్‌జీ, సీఐలు కరుణాకర్, వెంకట్, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్లు సమ్మయ్య, మహ్మద్ అయాజ్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, విద్యుత్ ఏఈ శ్రీనివాస్, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, వైద్యాధికారి జరీనా, ఇరిగేషన్ ఏఈ కీర్తి, జమ్మి కుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ పాల్గొన్నారు.


హుజూరాబాద్ ఎస్సారెస్పీ కెనాల్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీపీ గౌస్ ఆలం

● చొప్పదండి: గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని సీపీ గౌస్ ఆలం అన్నారు. గురువారం చొప్పదండిలో గణేశ్ నిమజ్జనం ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్, రెవెన్యూ, మున్సిపల్, ఆరోగ్యశాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని, వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సీఐ ప్రదీప్ కుమార్, ఎస్ఐ నరేష్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నాగరాజు, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి..


ఉపాధ్యాయురాలితో మాట్లాడుతున్న కలెక్టర్

రామడుగు, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధించాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మండలం లోని దేశరాజుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పమేలా సత్పతి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. అన్ని తరగతి గదులను పరిశీలించారు. ఏడో తరగతి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. పాఠశాలలోని అన్ని గదులను వినియోగంలోకి తీసుకు రావాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అంగన్‌వాడి కేంద్రం చిన్న గదిలో నిర్వహిస్తుండడంతో పాఠశాలలో ఖాళీగా ఉన్న విశాలమైన గదికి తక్షణమే మార్చాలని ఆదేశించారు. విద్యార్థులు తప్పనిసరిగా యూనిఫాం, షూ ధరించేలా చూడాలని, క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో రాజేశ్వరి ఉన్నారు.

● దేశరాజుపల్లిలోని పల్లె దవాఖానను కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఇక్కడ వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వృద్ధులతో మాట్లాడి పల్లె దవాఖానా సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు, ఆరోగ్య మహిళ వైద్య పరీక్షల రిజిస్టర్‌ను పరిశీలించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సన ఉన్నారు.

నానో యూరియాతో అధిక లాభాలు

హుజూరాబాద్‌రూరల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): నానో యూరియాతో రైతులకు అధిక లాభాలున్నాయని హుజూరాబాద్ ఏఈవో పొద్దుటూరి సతీష్ అన్నారు. మండలంలోని సిర్సపల్లిలో రైతులకు నానో యూరియా వాడకంపై ఆయన గురువారం అవగాహన కల్పించారు. నానో యూరియా ద్రవరూపంలో ఉండే ఎరువని, తక్కువ మోతాదులో వాడినా మొక్కలకు అవసరమైన పోషకాలు అందుతాయన్నారు. సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియాతో అధిక లాభాలు ఉన్నాయన్నారు. తక్కువ మొత్తంలో యూరియా వాడడం వల్ల భూగర్భ జలాల్లోకి నత్రజని చేరడం తగ్గుతుందన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని నివారిస్తుందన్నారు.

రైతులకు అవసరమైన మేరకు యూరియా అందిస్తాం


రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): రైతులకు అవసరమైనా మేరకు యూరియా అంది స్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గురువారం గంగాధర మండలం కురిక్యాల వ్యవసాయ సొసైటీలో యూరియా కోసం ఎదురు చూస్తున్న రైతుల వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ రైతులు ఆందోళన చెందవద్దన్నారు. సొసైటీ పరిధిలో యూరి యా సరఫరా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎన్ని టన్నుల యూరియా అవసరముండవచ్చని నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు.

మావోయిస్టులు గోపగాని ఐలన్న, కుమారస్వామిల తల్లి మృతి


కొమరమ్మ(ఫైల్)

హుజూరాబాద్‌రూరల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మావోయిస్టులు గోపగాని ఐలన్న, కుమరస్వామిల తల్లి గోపగాని కొమరమ్మ(92) మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో గురువారం ఉదయం మృతి చెందారు. గోపగాని కొమరమ్మకు ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె కాగా ఇద్దరు కుమారులు గోపగాని బలన్న, గోపగాని కుమరస్వామిలు నాటి పీపుల్స్‌వార్ పార్టీలో క్రియాశీల కంగా పనిచేశారు. గోపగాని కుమారస్వామి 1979లో కమలాపూర్ మండలం గూడూరులో ఏర్పడిన తొలి దళంలో సభ్యుడిగా చేరారు. దళంలో పనిచేస్తున్న సమయంలోనే గ్రెనేడ్ ప్రమాదంలో మృతిచెందగా మరో కుమారుడు ఐలన్న పీపుల్స్ వార్ పార్టీకి ఉత్తర తెలంగాణరీజనల్ కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో కిడ్నాప్‌నకు గురయ్యాడు. 37ఏళ్లు దాటినా ఆచూకీ లభించడం లేదు. కిడ్నాప్ కలకలం అప్పట్లో సంచలనం సృష్టించగా పలువురు రాజకీయ ప్రముఖులు ఈ ఘటనపై నిరసన వ్యక్తం చేశారు. కాగా కుమారుడి ఆచూకీ కోసం ఎదురు చూసిన తల్లికి చివరికి నిరాశే మిగిలి మృతిచెందింది. కొమురమ్మ మృతిపట్ల పలువురు ప్రముఖులు, ప్రజలు నివాళులర్పించారు.

ఐదు రోజుల క్రితం..

ఇంట్లో నుంచి వెళ్లి శవమై తేలాడు

● పురుగుల మందు తాగి బలవన్మరణం చెందిన గొర్రెల కాపరి


రాజయ్య(ఫైల్)

గొల్లపల్లి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గొల్లపల్లి మండలం దట్నూర్ గ్రామానికి చెందిన జక్కుల రాజయ్య(50) అనే గొర్రెల కాపరి గత ఆదివారం ఇంట్లో నుంచి వెళ్లి ఐదురోజుల అనంతరం గ్రామరెవెన్యూ పరిధిలోని చింతామణి కుంట సమీపంలో గురువారం శవమై తేలాడు. దీంతో బాధిత కుటుంబంలో తీరని విషాదం అలుముకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రాజయ్య గ్రామంలో గొర్రెల కాపరిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఎప్పటి మాదిరిగానే ఆదివారం ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. బయటికి వెళ్లిన వ్యక్తి రాత్రి అయిన ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది చుట్టు పక్కల అతడి కోసం వెతికినా ఆచూకీ లభించలేదు. అయితే, గతంలో ఒకట్రెండు సార్లు ఇలాగే ఇంట్లో ఎవరికీ చెప్పాపెట్టకుండా వెళ్లివచ్చాడు. ఎప్పటిలాగే తిరిగి వస్తాడనుకుని అతడి రాకకోసం ఎదిరిచూస్తున్నారు. ఈ క్రమంలో గురు వారం గొర్రెల కాపరులు గొర్రెల మందను తోలుకుంటూ చింతామణి కుంట వైపు వెళ్లగా దుర్వాసన రావడంతో దగ్గరికెళ్లి చూడగా రాజయ్య మృతదేహం కనిపించింది. దీంతో వారు బాధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనాస్థలికి వెళ్లి కుళ్లిపోయిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని గుర్తించి వివరాలు సేకరించారు. అయితే, శవం పక్కనే పురుగుల మందు డబ్బా ఉండడాన్ని గుర్తించిన పోలీసులు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లుగా అనుమానిస్తున్నారు. తన భర్త కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు న్నాడని, ఆరోగ్యం నయం కాకపోవడంతో ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి భార్య శంకరవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వెంకటాపూర్‌లో చోరీ

● కేసు నమోదు ● కత్తులు అపహరించిన దొంగలు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్‌లో రెండు దుకాణాల్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారని ఎస్‌ఐ రాహుల్‌రెడ్డి గురువారం తెలిపారు. చికెన్ సెంటర్‌లోని కత్తులను ఎత్తుకెళ్లారని పేర్కొన్నారు. ఆయన కథనం మేరకు.. గ్రామంలోని సల్వాజీ వెంకట్ స్థానికంగా చికెన్‌సెంటర్‌ను నిర్వహిస్తున్నాడు. దుకాణం తాళం పగులకొట్టి లోనికి ప్రవేశించిన దొంగలు రూ.2వేల విలువైన నాలుగు కత్తులను ఎత్తుకెళ్లారు. అక్కడనుంచి బస్టాండు ప్రాంతంలోని ముత్యం రాజుకు చెందిన కిరాణ దుకాణంలో చోరీకి విఫలయత్నం చేశారు. దుకాణం షటరును పైకి ఎత్తేందుకు ప్రయత్నించారు. శబ్దం వినిపించడంతో దుకాణం వెనుకాల కుటుంబ సభ్యులతో కలిసి నిద్రిస్తున్న రాజు మేల్కొని కేకలు వేయడంతో దొంగలు పారిపోయారు. బాధితుడు సల్వాజీ వెంకట్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్‌ఐ రాహుల్‌రెడ్డి వివరించారు.

పత్తి రైతుల కోసం కపాస్ కిసాన్

● కొనుగోళ్ల కోసం ప్రత్యేక యాప్ ● ఏర్పాటు చేసిన సీసీఐ



చొప్పదండి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పత్తి రైతుల కోసం సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కపాస్ కిసాన్ అనే ప్రత్యేక యాప్‌ను తీసుకు వచ్చింది. ఇకపై సీసీఐ పత్తి కొనుగోళ్లను యాప్ ద్వారానే చేపట్టనుంది. గత సోమవారం నుంచి రైతులకు యాప్ అందుబాటులోకి రాగా రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతుల నుంచి మాత్రమే సీసీఐ పత్తి కొనుగోళ్లు చేస్తున్నది. సెప్టెంబరు 30లోగా కపాస్ కిసాన్ యాప్‌లో రైతులు తమ వివరాలను నమోదు చేసుకోవాలి. రైతు రిజిస్ట్రేషన్ చేసుకుంటేనే పత్తిని సీసీఐకి విక్రయించే అవకాశం ఉంటుంది. తద్వారా రైతుకు మద్దతు ధర లభిస్తుంది. దేశవ్యాప్తంగా సీసీఐ యాప్ ద్వారానే పత్తి కొనుగోలు చేసేందుకు 2025-26 సంవత్సరానికి సంబంధించి యాప్‌ను రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. పత్తికి కనీస మద్దతు ధర క్వింటాలుకు 8,110 రూపాయలు ప్రకటించగా మద్దతు ధర పొందాలంటే రైతులు తప్పనిసరిగా కపాస్ కిసాన్ యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.



30 లోగా నమోదు చేసుకోవాలి...

పత్తి సాగు చేసిన రైతులు ఈ నెల 30 లోగా కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకోవాలి. గూగుల్ ప్లే స్టోర్ నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. పట్టాదారు పాస్‌పుస్తకంతోపాటు పత్తి సాగు చేసిన భూమి సర్వే నంబర్, ఆధార్ నంబర్‌తోపాటు ఇతర వివరాలను అందులో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. రెవెన్యూ అధికారుల నుంచి పత్తి పంట ధ్రువీకరణ పత్రం, గ్రామం, మండలం, జిల్లా వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. సాగు చేసిన విస్తీర్ణంతోపాటు ఇతర వివరాలను నమోదు చేయగానే సీసీఐకి వివరాలు చేరిపోతాయి.

ఎక్కడ ఎంత విస్తీర్ణం సాగుచేశారనే గణాంకాలు సీసీఐకి తెలిసి పోతాయి. వీటి ఆధారంగా సీసీఐ పత్తి కొనుగోళ్లను చేపడుతుంది. రైతులకు కనీస మద్దతు ధర అందుతుంది.

స్లాట్ బుకింగ్‌తో కొనుగోళ్లు...

కపాస్ కిసాన్ యాప్‌లో రిజిస్టర్ అయిన రైతులు పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. రైతులు ఎంచుకున్న మార్కెట్ యార్డుకు సంబంధించి పత్తిని విక్రయించేందుకు రైతులు ముందుగానే స్లాట్ బుక్ చేసుకోవాలి. ఏ రోజున సీసీఐ కొనుగోలు కేంద్రంలో పత్తిని విక్రయించాలో వివరాలను యాప్‌లో రైతుకు సమాచారం అందుతుంది. స్లాట్ బుక్ అయిన రోజు మాత్రమే రైతులు పత్తిని విక్రయించాల్సి ఉంటుంది.

రైతులు రోజుల తరబడి సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తిరగాల్సిన పనిలేకుండా స్లాట్ బుకింగ్‌తో సూచించిన రోజునే విక్రయించుకునే అవకాశం ఏర్పడుతుంది. ఫలితంగా దళారులకు చెక్ పెట్టే అవకాశం ఏర్పడుతుందని, రైతులకు మద్దతు ధర దొరుకుతుందని అధికారులు చెబుతున్నారు. వచ్చే నెల పత్తి పంట చేతికి అవకాశం ఉండగా రైతులు ఈ నెలాఖరులోగానే కపాస్ కిసాన్ యాప్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

అక్రమంగా మట్టిని తరలిస్తున్న లారీల సీజ్

ముత్తారం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రం మీదుగా అక్రమంగా మట్టిని తరలిస్తున్నలారీలను అధికారులు గురువారం సీజ్‌చేశారు. నేషనల్ హైవేరోడ్డు పనులకు కావలసిన మట్టిని అనుమతులు లేకుండా 15రోజులుగా తరలిస్తున్నారు. స్థానికులకు అనుమానం వచ్చి అనుమతులు ఉన్నాయాఅని అడగగా సూపర్‌వైజర్లు బెదిరింపులకు గురిచేశారు. స్థానికులు మైనింగ్‌శాఖ అధికారులకు ఫిర్యాదుచేయగా గురువారం అక్రమంగా మట్టిని తరలిస్తున్న లారీలను పట్టుకొని ముత్తారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పారుపల్లి గ్రామం పక్కన ఉన్న గుట్టనుంచి అనుమతులు లేకుండా తవ్వకాలుజరిపిమట్టిని తరలిస్తున్నారు. మైనింగ్ అధికారులు 3లారీలనుపట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి వాటిని సీజ్ చేశారు.

నేడు కరీంనగర్‌లో ట్రాఫిక్ మళ్లింపు

● నిబంధనలు పాటించి సహకరించాలి
● పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : గణేష్ నిమజ్జనం సందర్భంగా శుక్రవారం కరీంనగర్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని పోలీస్ కమిషనర్ గౌస్‌ఆలం ప్రకటించారు. ప్రజలు. వాహనదారులు ఈ మళ్లింపులకు సహకరించి ప్రయాణ సౌలభ్యాన్ని పాటించాల్సిందిగా కోరారు.

● మానకొండూర్ నుంచి..

- హుజూరాబాద్ నుంచి కరీంనగర్ వైపు వచ్చే వాహనాలు మానకొండూర్ పల్లె బస్టాండ్‌వద్ద నుంచి ముంజంపల్లి, పోరండ్ల వైపు మళ్లిస్తారు. ఆ తర్వాత తిమ్మాపూర్ వద్ద రాజీవ్ రోడ్డుకు చేరుకుని, అక్కడి నుంచి కరీంనగర్‌కు వెళ్లవచ్చు.
- నిమజ్జనం తర్వాత తిరిగి వెళ్లే వాహనాలు కూడా ఇదే మార్గంలో అంటే ముంజంపల్లి, పోరండ్ల మీదుగా తిమ్మాపూర్‌కు చేరుకుని, అక్కడి నుంచి కరీంనగర్‌కు వెళ్లాలి.
- కరీంనగర్ నుంచి హుజూరాబాద్ వైపు వెళ్లే వాహనాలకు ఎలాంటి మళ్లింపులు ఉండవు. అవి యథావిధిగా తమ మార్గంలో ప్రయాణించవచ్చు.

● కొత్తపల్లి నుంచి..

- జగిత్యాల నుంచి కరీంనగర్ వైపు వచ్చే వాహనాలను వెలిచాల ఎక్స్ రోడ్డు వద్ద మల్కాపూర్, చింతకుంట, పద్మనగర్ ఎక్స్ రోడ్డు, ఎన్టీఆర్ విగ్రహం మీదుగా సిరిసిల్ల బైపాస్ రోడ్డు నుంచి కరీంనగర్ పట్టణానికి మళ్లిస్తారు.
- కరీంనగర్ నుంచి జగిత్యాల వైపు వెళ్లే వాహనాలకు అవసరమైనప్పుడు రేకుర్తి జంక్షన్ వద్ద యూనివర్సిటీ ఎక్స్‌రోడ్డు, మల్కాపూర్ వైపు మళ్లించి, వెలిచల ఎక్స్ రోడ్డు వద్ద జగిత్యాల రోడ్డుకు చేరుకుంటారు.

● నిమజ్జనం పాయింట్ల వద్ద..

- చింతకుంట, కొత్తపల్లిలలో నిమజ్జనం తర్వాత, ఈ పాయింట్ల వద్దకు వచ్చిన వాహనాలు యూటర్న్ తీసుకుని అదే మార్గంలో కరీంనగర్‌కు తిరిగి వెళ్లాలి.

సెప్టెంబర్ 5వ తేదీ నుంచి 6వ తేదీ వరకు గ్రానైట్, ఇతర భారీ సరుకు రవాణా వాహనాలను ఈ మార్గాలలో అనుమతించరు. ఈ నిబంధనలను తప్పక పాటించాలని

వృద్ధురాలి పోషణను పట్టించుకోని కుమారుడు

● ఇల్లు విడిచి వెళ్లిన తల్లి
● సఖి కార్యాలయానికి తరలించిన అధికారులు

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): వృద్ధురాలైన తల్లి పోషణను కుమారుడు పట్టించుకోకపోవడంతో ఆమె ఇంటిని వదిలి బయటకువెళ్లింది. వినాయక మండపాలవద్ద తింటూ చెట్లకింద సేదతీరుతున్న వృద్ధురాలిని గురువారం స్థానికులు గమనించి జిల్లా సంక్షేమాధికారికి బొనగిరి నరేష్‌కు సమాచారం అందించారు. దీంతో ఫీల్డ్‌రెస్పాన్స్ అధికారి కొండయ్యను పంపించి జిల్లా కేంద్రంలోని సఖి కార్యాలయానికి వృద్ధురాలిని పంపించారు. బాధితురాలి కథనం ప్రకారం.. జగిత్యాల మండలం ధరూర్ గ్రామానికి చెందిన నాకుమల్ల కిష్టమ్మ అనే వృద్ధురాలు తనకున్న ఇంటిని తనకుమారుడి పేరుపై రిజిస్ట్రేషన్ చేసింది. కొన్ని రోజులుగా కొడుకు, కోడలు సరిగా చూసుకోకపోవడంతో ఆరురోజుల క్రితం ఇంటిని వదిలివచ్చింది. వృద్ధురాలు జగిత్యాల విద్యానగర్‌లో ఉన్న రామాలయం వద్ద గణపతి మండలం వద్ద తింటు అక్కడే ఉండడంతో గమనించిన స్థానికులు జిల్లా సంక్షేమాధికారికి సమాచారం అందించారు. తన కుమారుడు, కోడలు తనను తిట్టికొట్టి ఇంట్లోనుంచి వెళ్లగొట్టారని, ఎలాగైనా తన పోషణ బాధ్యత కొడుకు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమాధికారికి ఇచ్చినఫిర్యాదులో బాధితురాలు పేర్కొంది.

పేకాటరాయుళ్ల అరెస్ట్

కోల్‌సిటీ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని గాంధీనగర్ వంకబెండు సమీపంలోని ఒకఇంట్లో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై గురువారంవన్‌టౌన్ పోలీసులు దాడి చేశారు. 7గురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకుని రూ.11,840నగదు, ఏడు సెల్‌ఫోన్లను సీజ్‌చేశారు.

బావిలో పడి వృద్ధురాలు మృతి

తిమ్మాపూర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో ఓ వృద్ధురాలు బావిలో పడి మృతిచెందింది. స్థానికులు తెలిపినవివరాల ప్రకారం.. ఇందిరానగర్‌కు చెందిన అలువల లచ్చమ్మ (80)కు మతిస్థిమితం సరిగాలేదు. గురువారం ఇంట్లో నుంచి వెళ్లిన ఆమే బతుకమ్మకుంటవద్ద గల బావిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందింది. దీనిపై ఇంకా ఫిర్యాదు అందలేదని ఎల్‌ఎండీ పోలీసులు తెలిపారు.

పోక్సో కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

● బాధితురాలికి రూ.ఐదు లక్షలు పరిహారం చెల్లింపునకు లీగల్ సెల్ అథారిటీకి సిఫారసు

ఓదెల, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని ఓ గ్రామంలో బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడు శీలారపు రమేష్‌కు గురువారం యావజ్జీవ శిక్షతోపాటు రూ.21వేలు జరిమానా విధిస్తూ పెద్దపల్లికోర్టు జడ్జి కె సునీత తీర్పునిచ్చారు. కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఫిర్యాదుదారుడి మనుమరాలుమూడేళ్లక్రితం వేసవిసెలవుల్లో తాత ఇంటికి వచ్చింది. అమ్మమ్మ,తాత ఉపాధి హామీ పనికి వెళ్లగా పక్కఇంటి పిల్లలతో ఆడుకుంటోంది. ఇంటిసమీపంలో ఉన్న శీలారపు రమేష్ బాలికను అన్నం తినమని అతడి ఇంటిలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడి పరారయ్యాడు. తీవ్రరక్తస్రావం అవుతున్న బాలిక ఏడ్చుకుంటూ ఇంటికి వచ్చిన అమ్మమ్మ, తాతకు జరిగినవిషయం చెప్పింది. పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్‌ఐ నిందితుడిపై పోక్సో కేసు నమోదుచేశారు. ఏసీపీ సారంగపాణి కేసును పరిశీలించి మహిళా ఎస్‌ఐ మౌనికతో బాధితురాలి వాంగ్మూలాన్ని రికార్డు చేయించారు. అనంతరం నిందితుడి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మూడేళ్లపాటు పెద్దపల్లి ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేకకోర్టులో విచారణ కొనసాగింది. వాదోపవాదాలు విన్న అనంతరం రమేష్‌పై నేరం రుజువుకావడంతో జడ్జి కె సునీత ముద్దాయికి యావజ్జీవ కఠినకారాగార శిక్షతోపాటు రూ.21వేలు జరిమానా విధించారు. బాధితురాలికి రూ.5 లక్షలు పరిహారంగాచెల్లించాలని జిల్లా లీగల్ సెల్ అథారిటీకి సిఫారసుచేశారు. కేసు విచారణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాదం రమేష్ కీలకపాత్ర వహించారు. డీసీపీ కరుణాకర్, ఏసీపీగజ్జికృష్ణ పర్యవేక్షణలో సాక్ష్యులను ప్రవేశపెట్టి, నిందితుడికి శిక్షపడేలాకృషి చేసిన సీఐసుబ్బారెడ్డి, ఎస్సై దీకొండరమేష్, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్‌ప్రాసిక్యూషన్ బృందాన్ని రామగుండం సీపీ అభినందించారు.

ఎదురెదురుగా ఢీకొన్న కారు, ట్రాక్టర్

● కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలు


ప్రమాదంలో ధ్వంసమైన కారు

శంకరపట్నం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కారు.. ట్రాక్టర్ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు గాయపడ్డ సంఘటన శంకరపట్నం మండలం కొత్తగట్టు మత్స్యగిరీంద్ర స్వామి దేవాలయ సమీపంలో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ జిల్లా గోపాలపూర్ గ్రామానికి చెందిన తీగల రాజేందర్, తీగల శ్రీనివాస్ కారులో కరీంనగర్ నుంచి హనుమకొండకు వెళ్తున్నారు. ఈ క్రమంలో హుజూరాబాద్ వైపు నుంచి కేశవపట్నం వైపు వస్తున్న ట్రాక్టర్ కరీంనగర్-వరంగల్ జాతీయరహదారిపై కొత్తగట్టు శివారులో ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ఘటనలో కారు ముందు భాగం ధ్వంసమైంది. కారులో బెలూన్స్ ఓపెన్ కావడంతో అందులోని వారు స్వల్పగాయాలతో బయటపడ్డారు. గమనించిన స్థానికులు108లో హుజూరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. విషయంతెలుసుకున్న కేశవపట్నం పోలీసులు సంఘటనస్థలానికి చేరుకొని ప్రమాదానికి సంబంధించిన వివరాలు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

ఇసుక డంపుల స్వాధీనం


పట్టుకున్న ఇసుకను లారీలో తరలిస్తున్న అధికారులు

కథలాపూర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కథలాపూర్ మండలంలోని బొమ్మెన పెద్దవాగు శివారులో అక్రమంగా నిల్వఉంచిన ఇసుకడంపులను గురువారం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కొందరు వ్యక్తులు కొద్దిరోజులుగా ఆ ప్రాంతంలో ఇసుకను నిల్వచేసి టిప్పర్లతో ఇతర ప్రాంతాలకు విక్రయిస్తున్నారని అధికారులకు సమాచారం అందడంతో దాడులు నిర్వహించారు. 32ట్రిప్పుల ఇసుకను స్వాధీనం చేసుకుని సూరమ్మచెరువు కాంట్రాక్టర్‌కు వేలంద్వారా విక్రయించామని ఎస్సై నవీన్‌కుమార్, ఆర్‌ఐనగేశ్ తెలిపారు. తక్కళ్ళపల్లి వాగు పరిసరాల్లో నిల్వ ఉంచిన 12ట్రిప్పుల ఇసుకనుకూడా వేలంవేసి విక్రయించినట్టు తెలిపారు.

అడవి పందుల దాడిలో మొక్కజొన్న పంట ధ్వంసం


ధ్వంసమైన మొక్కజొన్న పంట

కథలాపూర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాండ్ర్యాలలో బుధవారం రాత్రి అడవిపందులు దాడి చేయడంతో సుమారు ఐదెకరాల మొక్కజొన్న పంట ధ్వంసమైంది. నాలుగు నెలలు పంటను కాపాడుకుని చేతికొచ్చే దశలో ఉండగా అడవి పందులు పంటను నాశనం చేశాయని బాధితరైతులు మిట్టపల్లి గంగారెడ్డి, బద్దం శ్రీనివాస్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మరికొద్ది రోజుల్లో పంటను కోసుకునేందుకు సిద్ధమవుతుండగా పందుల వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.

బాబోయ్ కుక్కలు

● చిన్నారులు, వృద్ధులపై దాడులు


రాయికల్‌లో తిరుగుతున్న వీధి కుక్కలు

రాయికల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): రాయికల్ మున్సిపాలిటీలో కుక్కల దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయి. పట్టణంలో 12వార్డులు ఉండగా, సుమారు వెయ్యికుక్కల వరకు తిరుగుతున్నాయి. ఎక్కడ చూసినా గుంపుగుంపులుగా కుక్కలు ఉండటంతో చిన్నారులు ఆరుబయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. బల్దియాలో కుక్కలను నియంత్రించేవారు లేరు. పశు వైద్యాధికారులు పట్టించుకోవడం లేదు. కొన్ని కుక్కలు అంతుచిక్కని రోగంతో కనిపిస్తున్నాయి. కొన్ని కుక్కలు చర్మం ఊడిపోయి గజ్జి సోకినట్లు ఉంటున్నాయి. ఈ కుక్కలు ఎవరినైనా కరిస్తే తీవ్ర దుష్పరిణామాలు ఉంటాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కలను నియంత్రించేలా చర్యలు చేపట్టాలని, పశు వైద్యాధికారులు కుక్కలకు వ్యాక్సినేషన్ చేయాలని కోరుతున్నారు.

● పట్టణాల్లో పెరుగుతున్న కేసులు

గ్రామాలతో పోల్చుకుంటే 80శాతం కేసులు పట్టణంలోనే నమోదవుతున్నాయి. యానిమల్‌బర్త్ కంట్రోల్, జంతుసంరక్షణ బోర్డుఆఫ్‌ఇండియా నిబంధనల ప్రకారం వీధి కుక్కల సంఖ్య అదుపునకు శస్త్ర చికిత్సలు చేయాలన్నారు

● కుక్కలు దాడి చేస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు

✔ కుక్కలు కరిచిన ప్రదేశంలో మంచి నీరు, సబ్బుతో ఐదు నిమిషాలు పరిశుభ్రంగా కడగాలి. వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

✔ స్వల్పగాయాలకు (గీతలకు) మూడు డోసుల వ్యాక్సిన్ తీసుకోవాలి.

✔ రక్తస్రావమైన గాయాలకు నాలుగు డోసుల వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలి.

✔ కుక్కలు కరిచిన రోజు మొదటి డోస్, 3వ రోజు రెండో డోస్, 7వరోజు మూడోడోస్, 21వ రోజు నాలుడోడోస్ తీసుకోవాల్సి ఉంటుంది.

✔ తల భాగంలో ఎలాంటి జంతువులు గాయపరిచినా నాలుగు డోసుల వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలి.

✔ యాంటీరేబిస్ వ్యాక్సిన్ చేయించుకుని తగిన చికిత్స పొందాలి. ఆలస్యం, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాల మీదకు వస్తుంది.

✔ ప్రధానంగా ఇళ్లలోని పెంపుడుకుక్కలకు వ్యాక్సిన్ క్రమం తప్పకుండా వేయించాలి.

● నియంత్రణ చర్యలు తీసుకుంటాం..

మనోహర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్



నీళ్లు, ఆహారం దొరకక వీధి కుక్కలు దాడికి దిగుతుంటాయి. యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను సంప్రదించి సంతతి పెరగకుండా చర్యలు తీసుకుంటాం. కుక్కల దాడిపై ఉన్నతాధికారులకు నివేదించి వాటి బెడద తగ్గించేందుకు కృషి చేస్తాం.

గుంతలమయంగా లో లెవల్ వంతెన

● ఇబ్బందుల్లో వాహనదారులు ● పట్టించుకోని ఆర్‌అండ్‌బీ అధికారులు


బురదమయంగా మారిన లోలెవల్ వంతెన

సైదాపూర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): హుస్నాబాద్-హుజూరాబాద్ ప్రధానరహదారిలో సైదాపూర్ సమీపంలో గల లో లెవల్ వంతెన పూర్తిగా గుంతలమయంగా మారింది. దీంతో వాహనదారులు ప్రయాణం చేసేందుకు నరకయాతన అనుభవిస్తున్నారు. ఒకవైపు పెద్దపెద్ద గుంతలు ఏర్పడి అందులో బురద పేరుకపోవడంతో వాహనాలు ఒకవైపు నుంచే వెళ్తున్నాయి. ఒక వైపు నుంచి వాహనాలు వెళ్లేవరకు ఇంకోవైపు వాహనాలు అక్కడే నిలపాల్సి వస్తోంది. గుంతల్లో టైర్లు పడి ఇబ్బంది అవుతోందని వాహనదారులు గుంతలున్న వైపు వెళ్లడం లేదు. ఇది ప్రధాన రహదారి కావడంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటోంది. వర్షాలు ఎక్కువగా పడితే న్యాల చెరువు మత్తడి పడి రోడ్డుపై నుంచి నీరు ప్రవహించే అవకాశముంది. వర్షాలు ఎక్కువగా కురిసిన ప్రతీసారీ లోలెవల్ వంతెనలో నీరు పట్టక రోడ్డుపై నుంచి నీరు ప్రవహించి మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. చాలా సంవత్సరాలుగా ఈ లోలెవల్ వంతెనను తొలగించి హైలెవల్ వంతెన నిర్మాంచాలనే డిమాండ్ ఉంది. చాలాసార్లు అప్పటి ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు, ఇప్పటి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు స్థానిక ప్రజలు విన్నవించారు. అయినా ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మించలేదు. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి బ్రిడ్జి నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


సైదాపూర్ వద్ద గుంతలమయంగా మారిన లోలెవల్ వంతెన

అంత్యక్రియలకు వెళ్లి చెరువులో వ్యక్తి గల్లంతు


అనిల్(ఫైల్)

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పందిల్ల గ్రామానికి చెందిన దబ్బెట అనిల్(31) బంధువుల అంత్యక్రియలకు వెళ్లి స్థానిక గిద్ద చెరువులో స్నానం చేస్తూ గల్లంతైన ఘటన గురువారం చోటు చేసుకుంది. దబ్బెట రాధ ఇటీవల కరీంనగర్‌లో రోడ్డుప్రమాదంలో మృతి చెందింది. కుటుంబసభ్యులు స్వగ్రామమైన పందిల్లలో అంత్యక్రియలు నిర్వహించారు. అనంతరం చెరువులో స్నానం చేస్తున్న క్రమంలో అనిల్ గల్లంతయ్యాడు. తహసీల్దార్ జగదీశ్వర్‌రావు, ఎస్‌ఐ అనిల్‌కుమార్ ఆధ్వ ర్యంలో జాలర్లు చెరువులో పడవల ద్వారా గాలింపు చేపట్టారు. చీకటి కావడంతో గాలింపును నిలిపివేశారు. అనిల్‌కు భార్య ఉమా, కూతుళ్లు అన్విత, వినూత్న, తండ్రి రాజయ్య ఉన్నారు.

ఉమ్మడిజిల్లా జూనియర్‌కళాశాలల ఎస్‌జీఎఫ్ కార్యదర్శిగా గుమ్మడి మధుజాన్సన్



మధు జాన్సన్

కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడికరీంనగర్ జిల్లా జూనియర్ కళాశాలల క్రీడాసమాఖ్య(ఎస్‌జీఎఫ్) కార్యదర్శి గుమ్మడి మధుజాన్సన్ నియమితులయ్యారు. ప్రభుత్వ ఆర్ట్స్‌అండ్‌కామర్స్ జూనియర్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న మధుజాన్సన్ 2025-26 సంవత్సరానికి క్రీడాసమాఖ్య కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వి గంగాధర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా మధుజాన్సన్‌ను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సత్యవర్ధన్‌రావు, వి ఆంజనేయరావు, వెంకటరమణాచారి, శశిధర్ శర్మ, ఎ నిర్మల, సుధాకర్, బల్బీర్‌సింగ్, కళాశాల అధ్యాపక బృందం, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి, ఒలంపిక్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహిపాల్, గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి అభినందించారు.

ప్రమాదకరంగా ఫైవింక్లయిన్ బస్‌షెల్టర్



శిథిలావస్థలో ప్రమాదకరంగా ఉన్న బస్‌షెల్టర్ పోల్

కళ్యాణ్‌నగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): నిత్యం వందలసంఖ్యలో ప్రయాణికులు వేచిచూసే గోదావరిఖని ఫైవింక్లయిన్ వద్ద ఉన్న బస్‌షెల్టర్ కూలిపోయే దశకు చేరుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. సింగరేణి ఆధ్వర్యంలో ఫైవింక్లయిన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బస్‌షల్టర్‌లోని ఐరన్ పోల్స్ శిథిలమై విరిగిపోయే దశకు చేరుకున్నాయి. యాచకులకు నిలయంగా మారిన ఈ బస్‌షెల్టర్‌ను ఇటీవల ఆంధ్రజ్యోతి కథనంతో కార్పొరేషన్ సిబ్బంది శుభ్రం చేశారు. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన ఈ బస్‌షెల్టర్ శిథిలావస్థకు చేరుకోవడం, వర్షాకాలం కావడంతో ప్రయాణికులు బస్సుల కోసం బస్‌షెల్టర్ వేచి చూస్తుంటారు. ఐరన్‌పోల్స్ ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రయాణికులు ప్రాణలు అరచేతిలో పెట్టుకుని బస్సుల కోసం వేచిచూస్తున్నారు. అధికారులు నూతన బస్‌షెల్టర్‌ను నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఇసుక లారీల పట్టివేత

గన్నేరువరం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు లారీలను గురువారం గుండ్లపల్లి స్టేజివద్ద పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు. అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఈ సందర్భంగా హెచ్చరించారు.





హై లెవల్ బ్రిడ్జి పనులు ప్రారంభమయ్యేదెన్నడో?

- రెండేళ్లుగా శిలాఫలకాలకే పరిమితం
- వర్షాకాలంలో రాకపోకలకు అంతరాయం

ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం మండలంలో హైలెవల్ వంతెనల నిర్మాణాలకు శిలాఫలకాలు వేసి రెండేళ్ల గడుస్తున్నా పనులు ప్రారభం కావడం లేదు. దీంతో వర్షాకాలంలో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల సమయంలో నాయకులు ఇచ్చిన హామీలు నీటి మూటలయ్యాయి. ఇబ్రహీంపట్నం నుంచి జిల్లా సరిహద్దు అయిన వర్షకొండ గ్రామం గుండా నిజామాబాదు జిల్లాకు వెళ్లే రహదారిపై రెండు లోలెవల్ వంతెనలు ఉన్నాయి. వర్షాకాలం వచ్చిందంటే వర్షపు నీరు వీటిపై నుంచి ప్రవహించి రాకపోకలు అంతరాయం ఏర్పడుతోంది. ఈ రెండు వంతెనల నిర్మాణానికి అప్పటి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు 2023లో రూ.4 కోట్లు మంజూరు చేయించి భూమి పూజ చేశారు. గుత్తేదారులు పనులు దక్కించుకొని వంతెన నిర్మాణానికి పక్కన అప్రోచ్ రోడ్డు కోసం పైపులు తెప్పించి వదిలేశారు. ప్రభుత్వాలు మారడంతో వంతెన నిర్మాణానికి నాయకులు, అధికారులు చొరవ చూపడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. భారీ వర్షాలు పడినప్పుడు వర్షకొండ పెద్ద చెరువు మత్తడి దూకి లోలెవల్ వంతెనపై నుంచి ప్రవహించి రాకపోకలు నిలిచిపోయిన సందర్భాలు ఉన్నాయి. దీంతో మండల కేంద్రానికి రావడానికి ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి వంతెనల నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఎం.డీ ఫయిజాన్: ఏఈ, రోడ్లు భవనాల శాఖ

వర్షకొండ, ఇబ్రహీంపట్నం మధ్య గల రెండు వంతెనల నిర్మాణం కోసం పనులు దక్కించుకున్న గుత్తేదారులతో మాట్లాడి పనులు ప్రారంభయ్యేలా చూస్తాం.

పీహెచ్‌డీ గైడ్‌షిప్ కోసం ఎస్సారార్ అధ్యాపకుల దరఖాస్తు



ఎస్‌యూ రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్‌కు పీహెచ్‌డీ గైడ్ షిప్ కోసం దరఖాస్తులను సమర్పిస్తున్న ఎస్సారార్ అధ్యాపకులు

గణేశ్‌నగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఎస్సారార్ అటానమస్ కళాశాలకు చెందిన ఎనిమిది మంది అధ్యాపకులు పీహెచ్‌డీ గైడ్‌షిప్ కోసం శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్‌కు దర ఖాస్తు సమర్పించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఆచార్యకల్వకుంట రామకృష్ణ తెలిపారు. కళాశాల తెలుగు విభాగం నుంచి ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, తెలుగు విభాగాధిపతి డాక్టర్ బూర్ల చంద్రశేఖర్, కామర్స్ విభాగం నుంచి డాక్టర్ ఎం మల్లారెడ్డి, డాక్టర్ హర్‌జ్యోత్‌కౌర్, డాక్టర్ బూర్ల సరేష్, డాక్టర్ కెఅర్జున్, వృక్షశాస్త్ర విభాగం నుంచి డాక్టర్ తిరు కోవెల శ్రీనివాస్, డాక్టర్ పడాల తిరుపతి వెరసి ఎనిమిది మంది అధ్యాపకుల దరఖాస్తులను యూనివర్సిటీకి సమర్పించినట్లు తెలిపారు. ఇటీవలే శాతవాహన యూనివర్సిటీ వారు కళాశాలలోని తెలుగు, కామర్స్, వృక్షశాస్త్ర విభాగాలను రీసెర్చ్‌సెంటర్లుగా గుర్తింపు ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ నితిన్ పాఠక్, టి రాజయ్య, టీజీసీజీటీఏ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, పరిశోధన కమిటీ సమన్వయకర్త డాక్టర్ ఎం మల్లారెడ్డి, తెలుగు విభాగాధిపతి డాక్టర్ బూర్ల చంద్రశేఖర్, వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

రైలు కిందపడి ఒకరి ఆత్మహత్య

పెద్దపల్లి రూరల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవునిపల్లి గ్రామానికి చెందిన మహేందర్‌రెడ్డి (52) అనే వృద్ధుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు, రైల్వే పోలీసులు తెలిపిన వివరాలప్రకారం మహేందర్‌రెడ్డి ఎన్‌టీపీసీలో కాంట్రాక్టు కార్మికుడిగా విధులు నిర్వహించేవాడు. కొంతకాలంగా మద్యానికి బానిస కావడంతో ఉద్యోగం నుంచి తొలగించారు. వారంరోజుల నుంచి అధి కంగా మద్యం సేవిస్తున్నాడని గురువారం ఉదయం అందుగులపల్లి రైల్వేగేట్ వద్ద గూడ్సు రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి భార్య శ్రీలత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే జీఆర్‌పి కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు.

శ్రీరాంసాగర్‌కు కొనసాగుతున్న వరద



కాకతీయ కాలువ ద్వారా దిగువకు వెలుతున్న నీరు

జగిత్యాల, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి గురువారం వరదనీరు రావడం కొనసాగింది. ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి 1,25,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుండగా 23 గేట్లు పైకి ఎత్తి 1,00,000 క్యూసెక్కుల నీటిని దిగువ గోదావరికి వదులుతున్నారు. ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యం 80.5టీఎంసీలకు గాను ప్రస్తుతం 76.104 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

మిడ్ మానేరుకు కొనసాగుతున్న ఇన్‌ఫ్లో..

బోయినపల్లి: శ్రీరాజరాజేశ్వర జలాశయనికి (మిడ్‌మానేరు) ప్రాజెక్టు ఇన్‌ఫ్లో కొసాగుతోంది. ప్రాజెక్టులోకి గురువారం 15300క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుండగా, ఇందులో ఎస్సారెస్పీ నుంచి వరదకాలువ ద్వారా 14000క్యూసెక్కులు మానేరు, ములవాగు ద్వారా 1300క్యూసెక్కుల నీటిప్రవాహం కొనసాగుతోంది. మిడ్‌మానేరు ప్రాజెక్టునుంచి దిగువఉన్న ఎల్ఎండీ ప్రాజెక్టుకు ఒకగేట్‌ద్వారా వెయ్యి క్యూసెక్కులు, ప్యాకేజి10లోని అన్నపూర్ణ రిజర్వాయర్‌కు 12800 క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318మీటర్లకు ప్రస్తుతం 317.44 ఉండగా, నీటి నిలువ సామర్థ్యం 27.55 టీఎంసీలకు 26.118 టీఎంసీల మేరకు నీరు నిల్వ ఉంది.

అన్నపూర్ణ రిజర్వాయర్‌లోకి కొనసాగుతున్న ఎత్తిపోతలు

ఇల్లంతకుంట : ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామసమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్ నీటితో కళకళలాడుతోంది. 3.5 టీఎంసీల సామర్థ్యం ఉన్న అన్నపూర్ణ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 2.75 టీఎంసీల నీరు ఉంది. సర్జిపూల్ ద్వారా నాలుగు పంపులతో 12800 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తుండగా, ఎగువన ఉన్న రంగనాయక సాగర్‌కు 9900 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

కాకతీయ కాలువ నుంచి కొనసాగుతున్న నీటి విడుదల

తిమ్మాపూర్ : కరీంనగర్ పరిధిలోని దిగువ మానేరు జలాశయం నుంచి కాకతీయకాలువ ద్వారా దిగువకు నీటి విడుదల కొనసాగుతోంది. మిడ్‌మానేరు నుంచి 1000 క్యూసెక్కులు, ఎగువ కాకతీయకాలువ ద్వారా 1400 క్యూసెక్కులు మొత్తం 2400క్యూసెక్కుల నీరు ఎల్‌ఎండీలోకి ఇన్‌ఫ్లో వస్తోంది. కాకతీయ కాలువ ద్వారా 3వేల క్యూసెక్కులు దిగువకు, మిషన్ భగీరథ, ఆవిరిరూపంలో 305క్యూసెక్కులు మొత్తం 3305 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లో వెలుతోంది. ఎల్‌ఎండిలో ప్రస్తుతం 22.707టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

కొత్తపల్లి-హుస్నాబాద్ రహదారి నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కొత్తపల్లి-హుస్నాబాద్ నాలుగు వరుసల రహదారి నిర్మాణం వేగవంతం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాలుగు వరుసల రహదారి కోసం ఇప్పటికే మార్కింగ్ పూర్తయినందున ఎలక్ట్రికల్ వర్క్స్, బావుల పూడ్చివేత, చెట్లు కత్తిరించడం వంటి పనులు వేగవంతంగా చేయాలన్నారు. ఇప్పుడున్న రహదారిని వెడల్పు చేస్తున్నందున గ్రామాల గుండా వెళ్తున్న రహదారి నిర్మాణం కోసం గ్రామసభలు ఏర్పాటు చేసి తీర్మానం చేయాలని అన్నారు. అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించడం, కొత్తలైన్ ఏర్పాటు వంటిపనులను వేగవంతంగా చేయాలని అన్నారు. హుస్నాబాద్ నుంచి కొత్తపల్లి వరకు నిర్మంచనున్న ఈ రోడ్డు కోసం కరీంనగర్ జిల్లా పరిధిలోని గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్, జంగపల్లి, తదితర గ్రామాల పరిధిలో రోడ్లను ఆనుకొని ఉన్న బావులను పూడ్చివేయాలని ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్, జిల్లా అటవీశాఖఅధికారి బాలామణి, ఆర్‌అండ్‌బి ఈఈ నరసింహాచారి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సోయం బాపూరావు, తెల్లం వెంకట్రావులపై చర్యలు తీసుకోవాలి

- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రికి గిరిజన సంఘాల వినతి



మంత్రికి వినతిపత్రం అందిస్తున్న గిరిజన సంఘాల నాయకులు

భగత్‌నగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు గిరిజన సంఘాల నాయకులు గురువారం వినతి పత్రం అందించారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని మాట్లాడిన సోయం బాపూరావు, తెల్లం వెంకట్రావులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు భూక్య తిరుపతి నాయక్, గుగులోతు తిరుపతి నాయక్, రాజునాయక్, రవినాయక్, సదానందం, లక్పతినాయక్, మురావత్ సంతోష్, రాజన్‌నాయక్, లాకావత్‌రవి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన నవోదయ విద్యార్థులు



జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులు

చొప్పదండి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు నవోదయ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు ఒంగోల్‌లో జరిగిన రీజనల్‌స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. పదవతరగతి విద్యార్థి వంశీ, తొమ్మిదవ తరగతి విద్యార్థి కార్తి కేయ ఇండిజెనియస్ టాయ్స్‌మేకింగ్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. జాతీయస్థాయి పోటీలు ఢిల్లీలో జరగనుండగా ఆర్ట్ టీచర్ గోక నాగేశ్వర్‌రావు, విద్యార్థులను ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

లింగన్నపేటలో దొంగతనం

గంబీరావుపేట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గంబీరావుపేట మండలం లింగన్న పేట గ్రామంలో బుధవారం రాత్రి దొంగతనం జరిగింది. ఎల్లం అనేవ్యక్తి ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. 2గ్రాముల బంగారం, 10వేల నగదుతోపాటు గల్ఫ్ కరెన్సీని దొంగలు ఎత్తుకెళ్లారు. ఇంటికి తాళం వేసి, పక్కనేఉన్న ఇంట్లో ఎల్లం కుటుంబీకులు నిద్రించారు. దీంతో ఇంటి తాళాన్ని పగులగొట్టి దొంగతానికి పాల్పడ్డారు.

శిథిలావస్థలో ప్రభుత్వ పాఠశాల



చీమలపేట గ్రామంలో శిథిలమైన ప్రభుత్వ పాఠశాల

జూలపల్లి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చీమలపేటలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ఆ పాఠశాలలో చదువుకునే 45 మంది విద్యార్థులు భయంభయంగా చదువు కొనసాగిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల పైకప్పు పెచ్చులు రాలి పోవడమే కాకుండా పైకప్పు కొంత భాగం కూలిపోయి ప్రమాదకరంగా మారిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని పాఠశాల సమీప ఇంటిఆవరణలో అరకొర వసతులతో విద్యార్థులు చదువులను వెళ్లదీస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలకు మరమ్మతు చేయడానికి రూ.9లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. ఉన్నతాధికారులు విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాఠశాలకు పక్కాభవనం నిర్మించి విద్యార్థులకు అన్ని వసతులను కల్పించాలని గ్రామస్థులు కోరు తున్నారు.

ధర్మపురిలో ముగిసిన భాగవత సప్తాహం

ధర్మపురి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): భాద్రపద మాసం పురస్కరించుకుని ధర్మపురి పట్టణంలోని శ్రీలక్ష్మీ గణేష్ రైస్‌మిల్‌లో పురాణ ప్రవచకులు ఇనుగంటి రామ్మోహన్‌రావు గారి భాగవత సప్తాహం కార్యక్రమం గురువారం ముగిసింది. ఎనిమిదిరోజుల నుంచి రామ్మోహన్‌రావు శ్రీ కృష్ణుని చరిత, శ్రీ కృష్ణుని లీలలు, ప్రహ్లాద చరిత్ర, ధృవుని చరిత్ర, వామన చరిత్ర, భక్తుల చరిత్ర గురించి నిత్యం గంటల తరబడి ప్రవచనాలు చేశారు. వందలాది మంది ఎంతో ఓపికతో, భక్తిశ్రద్ధలతో విని శ్రవణానందం పొందారు. ముగింపు రోజున ప్రవచనాలు చేసిన ఇనుగంటి రామ్మోహన్‌రావు దంపతులను ఆలయ మాజీధర్మకర్త ఇనుగంటి రమాదేవి-వేంకటేశ్వర్‌రావు దంపతులు ఘనంగా సన్మానించి, నగదు అందించారు. కార్యక్రమంలో ప్రముఖ ట్రేడర్స్ ఇనుగంటి వినోద్‌రావు, ఇనుగంటి వేంకటేశ్వర్‌రావు, ఆర్యవైశ్య సత్రం కోశాధికారి రంగ శంకరయ్య, గునిశెట్టి మల్లేశం, భీమనాతి అశోక్, గునిశెట్టి రవీందర్, అక్కెనపెల్లి మురళీధర్, ఉత్తూరి సత్తయ్య, బొల్లం హరిప్రసాద్, నాగేశ్వర్‌రావు, కొండ వినయ్ కుమార్, రంగ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1.4 కోట్లతో పరారైన దంపతుల పట్టివేత

- బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు

కోరుట్ల రూరల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో గుగ్గిళ్ల రమేష్-గాయత్రి దంపతులు రూ.1.40కోట్లతో నాలుగు నెలల క్రితం ఉడాయించగా బుధవారం బాధితులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ప్రైవేట్‌ఎలక్ట్రీషన్‌గా పనిచేస్తున్న రమేష్ గ్రామంలో చిట్టీలతోపాటు ఫైనాన్స్ నడుపుతుండేవాడని బాధితులు తెలిపారు. చిట్టీ అవసరం లేని వారిని గుర్తించి వారికి వచ్చే డబ్బులను తమ వద్దనే ఉంచుకొని వడ్డీ ఇస్తామని చెప్పేవారు. అదేవిధంగా గ్రామంలో కొంత మంది వద్ద పెద్దమొత్తంలో అప్పు తీసుకున్నట్లు తెలిసింది. డబ్బులు తిరిగే చెల్లించలేక నాలుగునెలల క్రితం రమేష్-గాయత్రి దంపతులు గ్రామం నుంచి పరారయ్యారు. దీంతో బాధితులు వీరికోసం వెతుకుతుండగా బుధవారం సాయంత్ర కోరుట్ల కోర్టు వద్ద రమేష్ కనిపించాడు.

బాధితులు రమేష్‌ను పట్టుకొని స్థానిక పోలీసులకు అప్పగించారు. కొంతమంది బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. కాగా రమేష్-గాయత్రి దంప తులు ఇప్పటికే కోర్టు నుంచి బాధితులకు నోటీసులు పంపినట్లుగా తెలుస్తోంది.

రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకులుగా పలువురి ఎంపిక



డాక్టర్ కోడూరి శ్రీవాణిని అభినందిస్తున్న ఎస్‌యూ వీసీ ఉమేష్‌కుమార్

గణేశ్‌నగర్/ఎలిగేడు/పెద్దపల్లి రూరల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వవిద్యాలయంలో అర్థశాస్త్ర విభాగం అధిపతిగా, విశ్వవిద్యాలయ అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కోడూరి శ్రీవాణి, ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా కే.అర్జున్ రాష్ట్ర ఉత్తమ అధ్యాపకులుగా ఎంపికయ్యారు. వీరు సెప్టెంబర్ 5 జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం హైదరాబాదులోని శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకోనున్నారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడుకు చెందిన శ్రీవాణి శాతవాహన విశ్వవిద్యాలయంలో అర్థశాస్త్ర విభాగంలో సీనియర్ సహాయ ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్నారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే పరిశోధనా రంగంలో అత్యుత్తమ పనితీరును కనబరుస్తున్నారు. ఈ సందర్భంగా కోడూరి శ్రీవాణిని ఎస్‌యూ వీసీ ఉమేష్‌కుమార్ అభినందించారు.



డాక్టర్ కె అర్జున్

పెద్దపల్లి జిల్లా నిమ్మనపల్లికి చెందిన అర్జున్ 12 సంవత్సరాలుగా కామర్స్ బోధనతో పాటు 12 జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో తన పరిశోధనన పత్రాలను ప్రచురించారు. ఈ సందర్భంగా అర్జున్‌ను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే. రామకృష్ణ, టిజిసిజిటిఏ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ నితిన్ పాఠక్ అధ్యాపకులు అభినందించారు.

జగిత్యాల నుంచి..

జగిత్యాల: రాష్ట్ర ఉత్తమ అధ్యాపకులుగా జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాలలో రసాయన శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న డాక్టర్ నీలి వాసవి, ఎస్‌కేఎన్‌ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విధులు నిర్వర్తిస్తున్న జంతు శాస్త్ర లెక్చరర్ పార్లపల్లి రాజు ఎంపికయ్యారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు జాబితాలో నీలివాసవి, రాజుకు అవ కాశం దక్కింది. శుక్రవారం హైదరాబాద్‌లో జరుగనున్న కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. కాగా రాష్ట్ర ఉత్తమ అధ్యాపకురాలిగా ఎంపికయిన డాక్టర్ నీలి వాసవిని మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కల్వకుంట్ల రామకృష్ణ, తెలుగు విభాగాధిపతి డాక్టర్ తత్వాది ప్రమోద్ కుమార్, చరిత్ర లెక్చరర్ సాసాల మల్లికార్జున్, ఇంగ్లీష్ లెక్చరర్ జ్యోష్ణ, తెలుగు లెక్చరర్ డాక్టర్ జి శ్రీలత తదితరులు అభినందనలు తెలిపారు.



డాక్టర్ నీలి వాసవి



పార్లపల్లి రాజు

ఉత్తమ లైబ్రేరియన్‌గా శంకరయ్య

కోల్‌సిటీటౌన్ : జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకుల అవార్డుకు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లైబ్రేరియన్ పల్లె శంకరయ్య ఎంపికయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చల్లగరిగ గ్రామానికి చెందిన శంకరయ్య 2002లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌లో గెజిటెడ్ లైబ్రేరియన్‌గా నియమితులయ్యారు. 2024లో గోదావరిఖనికి బదిలీపై వచ్చారు. 32ఏళ్లుగా విద్యారంగంలో సేవలు అందిస్తున్న శంకరయ్య, ఎన్‌సీసీ ప్రోగ్రాం అధికారిగా 18ఏళ్ల పనిచేశారు. శంకరయ్యకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడంపై గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేసింది.

వినాయకా.. దయుంచయ్యా

(3వ పేజీ తరువాయి)

ఉంటుంది. కరీంనగర్ నుంచి వచ్చే వాహనాలు యథావిధిగా, వరంగల్ నుంచి వచ్చే వాహనాలను మండలంలోని ముంజంపల్లి, తిమ్మాపూర్, ఎల్ఎండీ, అల్గునూర్ నుంచి కరీంనగర్‌కు మళ్లిస్తారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మానకొండూర్ సీఐ సంజీవ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహిస్తారు. మానకొండూర్ తహసీల్దార్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు మంచినీరు, అన్న ప్రసాద వితరణ చేస్తారు. మానకొండూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మూడు షిఫ్టుల వైద్య సదుపాయం అందుబాటులో ఉంటుంది.

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సుడా చైర్మన్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

కరీంనగర్ అర్బన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గణేష్ నిమజ్జన ఏర్పాట్లను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి గురువారం రాత్రి పరిశీలించారు. కొత్తపల్లి, చింతకుంట, మానకొండూర్‌లలో గణేష్ నిమజ్జన కోసం జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మంకమ్మతోటలోని సరస్వతినగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి హాజరయ్యారు.

● భగత్‌నగర్: చింతకుంటలో నిర్వహించే గణేష్‌నిమజ్జనం ఏర్పాట్లను కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ పరిశీలించారు. గణేష్‌నిమజ్జనంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తి శ్రద్ధలతో గణేష్‌నిమజ్జనోత్సవంలో పాల్గొనాలన్నారు.

● చింతకుంటలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను కరీంనగర్ శాసన సభ్యుడు గంగుల కమలాకర్ గురువారం పరిశీలించారు. చింతకుంటలో ఇప్పటికీ ఏర్పాట్లు చేయలేదన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి నందెల్లి ప్రకాశ్ రాజీనామా

భగత్‌నగర్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు రేకుర్తి మాజీ సర్పంచు నందెల్లి ప్రకాశ్ ప్రకటించారు. గురువారం రేకుర్తిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. కరీంనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జిగా రాజేందర్‌రావుకు అవకాశం కల్పిస్తే ఆయనతో కలిసి పనిచేస్తామన్నారు. త్వరలోనే ఏ పార్టీలో చేరేది స్పష్టం చేస్తామన్నారు. సమావేశంలో పొన్నాల తిరుపతి, అస్తపురం నర్సయ్య, శనిగరపు సతీష్ తదదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన సదస్సు

రామడుగు, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): రామడుగు మండలంలోని వెలిచాల గ్రామంలో వర్ష బయోసైన్స్ అండ్ టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రైతులకు ఫెర్టిలైజర్ వాడకం కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వర్ష బయోసైన్స్ మేనేజింగ్ డైరెక్టర్ రోజర్ మ్యాథ్యూ తెలంగాణ మార్కెటింగ్ మేనేజర్ విజయ్, కరీంనగర్ ఏరియా మేనేజర్ సురేష్‌రెడ్డి, వరంగల్ ఏరియా మేనేజర్ కిషోర్ స్థానిక డీలర్ దుర్గా సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ ఇన్‌చార్జి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు : గంగాడి

భగత్‌నగర్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సంస్కరణలతో పేద,మధ్య తరగతి వారికి మేలు చేకూరుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజానీకానికి అవసరమయ్యే నిత్యావసర వస్తువులు, ఆరోగ్యం, విద్య, ఆరోగ్య సంరక్షణ ఔషధాలకు జీఎస్టీలో మినహాయింపులు లభించాయన్నారు.

విద్యార్థులకు ఎల్ఐసీ మెరిటోరియస్ అవార్డులు

గణేశ్‌నగర్,సెప్టెంబర్ 4(ఆంధ్రజ్యోతి): నేటి విద్యార్థులే రేపటి బావిభారత పౌరులు అని ఎల్ఐసీ కరీంనగర్ ఒకటవ బ్రాంచ్ మేనేజర్ ప్రేమ్ సాగర్‌రెడ్డి అన్నారు. ఎల్ఐసీ 69వ ఇన్సూరెన్స్ వీక్ సెలబ్రేషన్ వేడుకలను గురువారం కరీంనగర్ జాన్సన్ గ్లోబల్ పాఠశాలలో నిర్వహించారు. జాన్సన్ గ్లోబల్ పాఠశాల, కేరా, ఏ.ఎన్.సి విద్యా సంస్థల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిటోరియస్ అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్వీజేసీ విద్యాసంస్థల చైర్మన్ ఊట్కూరు మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వంగల సంతోష్‌రెడ్డి, సింహాచలం హరికృష్ణ, రామ్‌రెడ్డి, వరప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాపాలన

చిగురుమామిడి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తోందని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఇందుర్తి, ఒగులాపూర్, గునుకులపల్లి గ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీ బృందం ప్రజాపాలనపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయిని వేణు గోపాల్, అందె సురేష్, లచ్చిరెడ్డి, ఎల గందుల లక్ష్మణ్, వంటాకల సంపత్‌రెడ్డి, కాటం సంపత్ రెడ్డి, దొబ్బల బిక్షపతి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేకాల పర్శరాములు, టాకూర్ నరేందర్‌సింగ్, సీనియర్ నాయకులు పులిరాజు, బాల్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, గజ్జల రాములు ఆయా గ్రామాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

రిటైర్డు ఉద్యోగులకు సన్మానం



రిటైర్డు ఉద్యోగులను సన్మానించిన సేవా సంఘం సభ్యులు

కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): హరి హర సేవా సంఘం గౌరవ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుడి మండపం వద్ద రిటైర్డు ప్రభుత్వ ఉద్యోగులకు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పీచర విష్ణు ప్రసాద్‌రావు, కార్యదర్శి సతీష్, ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, మురళీకృష్ణ, కోశాధికారి పచ్చునూరి రాజేందర్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు జక్కుల జగన్‌మోహన్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరేస్తాం

ఇల్లందకుంట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరేస్తామని బీజేపీ మండలాధ్యక్షుడు భైరెడ్డి రమణా రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. గురువారం మండలంలోని రాచపల్లిలో జడ్పీటీసీ, ఎంపీటీసీ సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఉప్పుల రమేష్, గుత్తికొండ రాంబాబు, అబ్బిడి తిరుపతి రెడ్డి, ఎనగంటి మహేందర్, రావుల విజయ్‌బాబు, తాళ్ల పాపిరెడ్డి, మట్ట పవన్‌రెడ్డి, మద్దూరి మల్లేష్, బండ రాజ్‌కుమార్, అంకుశవాలి, మహేష్, నరేందర్‌రెడ్డి, అరవింద్, చంద్రయ్య, రమేష్, రాములు, వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

శంకరపట్నం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కన్నాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదోతరగతి చదువుతన్న విద్యార్థులకు బీజేపీ నాయకులు సైకిళ్లను పంపిణీచేశారు. బీజేపీ మండలాధ్యక్షుడు ఏనుగుల అనిల్, జిల్లా ప్రధానకార్యదర్శి మాడ వెంకట్‌రెడ్డి, అలివేలు సమ్మిరెడ్డి, దొంగల రాములు, కనకం సాగర్, రాసమల్ల శ్రీనివాస్, చుక్కల శ్రీకాంత్, నాంపల్లి రవి, జాలి రమణారెడ్డి, ఎల్కపెల్లి సంపత్ పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా గీకురు రవీందర్

సుభాష్‌నగర్ : ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షునిగా గీకురు రవీందర్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండ ప్రకాశ్ ఉత్తర్వులు జారీ చేశారు. చిగురుమామిడి మండల కేంద్రానికి చెంది న రవీందర్ మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్‌గా సేవలందించారు. గురువారం నగ రంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం నియామక పత్రం అందించారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



మహిళా డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం



నరేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న అల్ఫోర్స్ విద్యార్థులు



నృత్యాలు చేస్తున్న పారమిత విద్యార్థులు

గణేశ్‌నగర్,సెప్టెంబర్ 4(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కరీంనగర్ లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థినులు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.వరలక్ష్మి, అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.వరలక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు విద్యార్థులే ముఖ్యమని, ఇద్దరూ కలిసి బాధ్యతలనుపంచుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ డా. అఫ్సరీ ఉస్మాని, ఐ.క్యూ.ఏ.సి. కోఆర్డినే టర్ డాక్టర్ కల్పన, కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి డా.జి. శ్రీనివాస్ అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

● కరీంనగర్ టౌన్ : నగరంలోని వివిధ అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్‌లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలోచింపజేశాయి. ఉపాధ్యాయులందరినీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● కరీంనగర్ టౌన్ : నగరంలోని పారమిత విద్యాసంస్థల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇ ప్రసాదరావు ఉపాధ్యాయులందరికీ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనూకర్‌రావు, రాకేశ్, ప్రాచీ, వీయుఎం ప్రసాద్, టీఎస్‌వి రమణ, వినోద్‌రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, గోపికృష్ణ, శ్రీకర్, కవితాప్రసాద్, శర్మిష్ఠ పాల్గొన్నారు.

● మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డితో పాటు ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులను సన్మానించారు.

● గణేశ్‌నగర్ : కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని, ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల కామర్స్ విభాగాధిపతి డాక్టర్. ఆర్.గోపీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులను సన్మానించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. సి.హెచ్.శ్రీనివాస్, ఏసిఓ.బి. సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

● భగత్‌నగర్ : రేకుర్తిలోని పారడైస్ పాఠశాలలో చైర్మన్ డాక్టర్ పి ఫాతిమారెడ్డి సర్వేపల్లి రాధకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టి వసంత, వైస్ ప్రిన్సిపాల్ మధు విద్యార్థులు పాల్గొన్నారు.

● హుజూరాబాద్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంజనేయరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సుగుణ, అధ్యాపకులు ప్రసాద్, తులసీదాస్, వాసుదేవారావు, రాజశేఖర్, విజేందర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

● చొప్పదండి : మండలంలోని ఉపాధ్యాయ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. రుక్మాపూర్ మోడ ల్‌స్కూల్, గీర్వాణి పాఠశాల, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు.



వివేకానంద డిగ్రీ కళాశాలలో అధ్యాపకులకు సన్మానం



మానేరు పాఠశాలలో ఉపాధ్యాయులకు సన్మానం

వెలిచాలపై ఆరోపణలు సరికాదు

గణేశ్‌నగర్, సెప్టెంబర్4 (ఆంధ్రజ్యోతి): మచ్చలేని నేత, దళితుల ఆత్మబంధువు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు అని ఆయన అభిమానులు పేర్కొన్నారు. గురువారం కరీంనగర్ తెలంగాణ చౌక్‌లో వెలిచాల రాజేందర్‌రావు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నగరంలోని టవర్ సర్కిల్, గాంధీరోడ్‌లో వెలిచాల రాజేందర్ రావు యువసేన పేరుతో ఫ్లెక్సీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆ ఫ్లెక్సీతో రాజేందర్ రావుకు ఎలాంటి సంబంధం లేదని, అది కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీ కాదని అన్నారు. కార్యక్రమంలో వెలిచాల రాజేందర్ రావు యువసేన జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్, అభిమానులు పాల్గొన్నారు.

దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటాం



రాస్తారోకో చేస్తున్న దళిత సంఘాల నాయకులు

గణేశ్‌నగర్,సెప్టెంబర్4(ఆంధ్రజ్యోతి): బీసీ బిడ్డ మహేష్ కుమార్ గౌడ్, దళిత బిడ్డ కవ్వంపల్లి సత్యనారాయణ విషయంలో ప్రొటోకాల్ పాటించకుండా అవమానపరుస్తున్న వెలిచాల రాజేందర్‌రావును వెంటనే పార్టీ నుంచి బహిష్కరించాలని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్, మాదిగ విద్యార్థి సంఘం (ఎంఎస్ఎఫ్) ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ చౌక్‌లో నిరసన చేపట్టారు. అనంతరం రేవంత్‌రెడ్డి, మహేష్ కుమార్‌గౌడ్, కవ్వంపల్లి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొరివి అరుణ్‌కుమార్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కాదాసి ప్రభాకర్, మాదిగ విద్యార్థి నాయకుడు మాతంగి రమేష్ మాట్లాడుతూ దళిత బిడ్డగా ఉన్నత విద్యావంతునిగా, పార్టీ అధికారంలో లేని సమయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా పార్టీని ముందుకు నడిపించిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఫొటో, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఫొటో లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వెలిచాల రాజేందర్‌రావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గందరగోళానికి గురిచేస్తున్నారన్నారు. ఆయన దళిత బీసీలను అవమాన పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి రాజేందర్‌రావు సమాధానం చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఆక్కపాక ఆకాష్, తాళ్లపెల్లి శ్రీకాంత్, ఎస్సీఎస్టీ విద్యార్థి సంఘం నాయకులు తాళ్లపల్లి ప్రశాంత్, గడ్డం కొమరక్క సౌమ్య, మాతంగి రాజ్‌కమార్, అభిలాష్ పాల్గొన్నారు.

గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు



వీణవంక మండలం నర్సింగాపూర్‌లో దీపారాధన చేస్తున్న భక్తులు



మాజీ మేయర్ సునీల్‌రావును సన్మానిస్తున్న మండపాల నిర్వాహకులు

కరీంనగర్ కల్చరల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం 9వ రోజు పలు మండపాలు, ఆలయాల్లో వివిధ పూజలను ఘనంగా నిర్వహించారు. అభిషేకాలు, అలంకరణలు, దీపారాధనలు, హోమాలు, అన్నదానాల వంటి కార్యక్రమాలతో నగరమతా ఆధ్యాత్మిక సందడి నెలకొంది. భగత్‌నగర్ ఓ అపార్ట్‌మెంట్‌లో కాండూరి వేంకటేశ్వర్లు బృందం ఆధ్వర్యంలో గణపతి పూజ, హవనం జరిగాయి. టవర్ సర్కిల్ గణపతి వద్ద ఆంజనేయ సేవా సమితి, భజన మండలి వ్యవస్థాపకుడు కొండమీది తిరుపతిస్వామి ఆధ్వర్యంలో హనుమాన్‌చాలీసా, పూజావిధానం పుస్తకాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వరాల నరేందర్, జ్యోతి పాల్గొన్నారు. భగత్‌నగర్‌లోని మహాదేవ, చైతన్య, ఆదర్శ, ఫ్రెండ్స్ యూత్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో మాజీ మేయర్, బీజేపి నాయకుడు యాదగిరి సునీల్‌రావు పాల్గొన్నారు.

● హుజూరాబాద్ : పట్టణంలోని విద్యానగర్‌లో వరసిద్ధి వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక హోమం నిర్వహించారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో అర్చకులను, సేవకులను ఘనంగా సన్మానించారు.

● హుజూరాబాద్‌రూరల్: మండలంలోని కాట్రపల్లిలో గురువారం విశ్వకర్మయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరా తోత్సవాల్లో భాగంగా కుంకుమ పూజ నిర్వహించారు.

● రామడుగు: మండలంలోని వెదిరలో 1, 2వ వార్డులలో వినాయ క మండపాలవద్ద బీజేపీ మండల ప్రభారి జాడి బాల్‌రెడ్డి ప్రత్యేకపూజలు నిర్వహించారు. సోషల్ మీడియా కన్వీనర్ నాగుల వెంకటేష్‌గౌడ్, బైరగోని శ్రీనివాస్‌గౌడ్, సంతోష్‌గౌడ్, మధు, ఆంజనేయులు, శేఖర్, కార్తీక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

● వీణవంక : మండలంలోని నర్సింగాపూర్‌లోని ఉమామహేశ్వర స్వామి ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 9వరోజు మహిళలు ప్రత్యేక దీపారాధన పూజలు చేశారు.



హనుమాన్‌నగర్‌లో మహాగణపతి కల్యాణం

మహాగణపతి కల్యాణం

కరీంనగర్ కల్చరల్ : నగరంలోని హనుమాన్‌నగర్ బతుకమ్మ గద్దె వద్ద గురువారం మహాగణపతి కల్యాణాన్ని పురోహితులు విష్ణుమూర్తి, అనిల్‌శర్మలు కన్నుల పండువలా నిర్వహించారు.

● అవీఇవీ..

సుభాష్‌నగర్ : భారీ వర్షాలతో నష్టపోయిన పంజాబ్ రాష్ట్ర ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ప్రజా మిత్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వేణు గోపాల్ కోరారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో చెలిమెల్ల రవీందర్, జూపాక సదానందం, సీహెచ్ రాజేందర్ పాల్గొన్నారు.

చొప్పదండి: చొప్పదండిలో మాజీ ఎంపీపీ ఒల్లాల కృష్ణహరిని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం పరామర్శించారు. కృష్ణహరి తల్లి ఇటీవల మరణించగా ఎమ్మెల్యే ఆయన ఇంటికి వెళ్లారు.

చొప్పదండిలో గణేశ్ నిమజ్జనం ఏర్పాట్లను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరిశీలించారు. కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

గంగాధర: మండలంలోని మధురానగర్ సురభి స్కూల్ కరస్పాండెంట్ చిప్ప వీరేశం గురుబ్రహ్మ అవార్డును అందుకున్నారు. ప్రతి సంవత్సరం శ్రీనివాసరామనుజం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఉత్తమ సేవలందించిన ప్రవేటు ఉపాధ్యాయులకు అవార్డు ఇస్తారు.

చొప్పదండి : చొప్పదండి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు కర్ర శ్రీధర్‌రెడ్డి, ఉప్పు జలపతిని నాయకులు సన్మానించారు. ఇద్దరు, ఉపాధ్యాయులు పదోన్నతి పొందగా గురువారం పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సాంబయ్య, ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి పాల్గొన్నారు.

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న సివిక్స్ ఉపాధ్యాయుడు లకావత్ బాలాజీకి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా అవార్డు అందుకోగా పాఠశాల ప్రిన్సిపాల్ వనజ, ఉపాధ్యాయులు సన్మానించారు.

ఇల్లందకుంట: మండలకేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం హుండీ లెక్కించనున్నట్లు ఆలయ ఈవో కందుల సుధాకర్ తెలిపారు.

ఇల్లందకుంట: మండల కేంద్రంలోని శ్రీరామసాయి వృద్ధాశ్రమంలో జమ్మికుంట ఆదిత్య మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. డాక్టర్ ఆకుల శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

గన్నేరువరం : కేంద్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ ఆధ్వర్యంలో మండలంలోని పారువెల్లలో పత్తి రైతులకు లింగార్షక బుట్టల వినియోగంపై ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి వెంకట్‌రెడ్డి అవగాహన కల్పించారు. ఏవో కిరణ్మయి, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారులు బసవన్నెప్ప, ఉదయ్ శంకర్, ఏఈవో అనూష ఉన్నారు.

కరీంనగర్ రూరల్: కరీంనగర్ శివారు తీగలగుట్టపల్లిలోని జిల్లా పరిషత్ స్కూల్‌లో గురువారం గణేష నిమజ్జన వేడుకలను వైభవంగా నిర్వహించారు. విద్యార్థులతో పాటు ప్రధానోపాధ్యాయులు కరుణ, ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సుభాష్‌నగర్ : స్థానిక కశ్మీర్‌గడ్డలోని మండపం వద్ద క్రాంతి గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో చిగిరి వినోద్‌కుమార్, సురేందర్, మన్నె రాజు, దేవేందర్, మహేశ్, కిరణ్, రాజు, కళ్యాణ్ ఉన్నారు.

హుజూరాబాద్: ప్రశాంత వాతావరణలో గణేష్ నిమజ్జనం నిర్వహించుకోవాలని హుజూరాబాద్‌టౌన్ సీఐ కరుణాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గంగాధర: వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎంపీడీవో రాము అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నిమజ్జన అవగాహన సదస్సుకు ఆయన హాజరైమాట్లాడారు. తహసీల్దార్ రజిత, ఎస్సై వంశీక్రిష్ణ, ఎంపీవో పాల్గొన్నారు.

కరీంనగర్ టౌన్ నగరంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో గురువారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా కార్యక్రమంలో కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ప్రిన్సిపాల్ రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం: మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న కె రామయ్యను మండల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

గణేశ్‌నగర్: కాంగ్రెస్, బీజేపీ, టీఆర్ఎస్ లాంటి రాజకీయ పార్టీలు అధ్యక్షులుగా బీసీలకు అవకాశం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ డిమాండ్ చేశారు.

మద్యం పట్టివేత

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ మండలం ఆరెపల్లి గ్రామంలో గురువారం రాత్రి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఒక స్థావరంపై దాడి చేసి 80 వేల విలువచేసే మద్యం పట్టుకున్నామని కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా గురు, శుక్రవారాల్లో మద్యం అమ్మకాలను ప్రభుత్వం నిషేధించింది. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు.

పోషకాహారంపై సదస్సు

కరీంనగర్ కల్చరల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): నగరంలోని అద్విత పాఠశాలలో గురువారం పోషకాహారం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ప్రముఖ డైటీషియన్, న్యూట్రిషనిస్టు దీప్తి కాచం సమతుల ఆహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చైర్మన్ కొమురయ్య సోగాని, మేనేజింగ్ డైరెక్టర్ అనుదీప్ సోగాని, ప్రిన్సిపాల్ మాధురి శ్వేత పాల్గొన్నారు.

చల్మెడలో అరుదైన నరాల శస్త్ర చికిత్స

● మెదడులో స్టంట్ ద్వారా రక్త ప్రసరణ మెరుగుపరిచిన వైద్యులు



చికిత్స పొందిన వ్యక్తితో డాక్టర్ల బృందం, డైరెక్టర్ డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి

కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 4 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ శివారు బొమ్మకల్‌లోని చల్మెడ ఆనందరావు ఆసుపత్రిలో అరుదైన నరాల శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరాల వ్యాధుల విభాగం అధిపతి డాక్టర్ సంజయ్, కె వెంకటేష్ వివరించారు. ముందుగా ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ వి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య పరికరాలతో, అన్ని రకాల వైద్య చికిత్సలు చేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో నరాల సంబంధించిన వైద్య విభాగంలో అత్యాధునిక చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఓదెలకు చెందిన పిట్టల శ్రీధర్ (43)కు మొదటిసారి డిఎస్‌ఏ జరిపి స్టంట్ వేయడం వలన మెదడులో రక్త ప్రసరణ జరిగేలా చేసి పక్షవాతం రాకుండా చికిత్స అందించినట్లు తెలిపారు. ఇదే పద్ధతిలో పలువురికి చికిత్స అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ డివి రామకృష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ ఆసిమ్ అలీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, డాక్టర్ శాంరవణ్, న్యూరాలజీ విభాగాల వైద్యులు డాక్టర్ పి హరిత, డాక్టర్ దివ్య, డాక్టర్ రవళి, డాక్టర్ డాక్టర్ ప్రఫుల్ పాల్గొన్నారు.

స్వర్ణకారులకు అండగా నిలవాలి

- ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ కల్చరల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): స్వర్ణకారులకు ప్రభుత్వం, ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శ్రీగురుదత్త ప్రొడక్షన్ సమర్పణలో డైరెక్టర్, మాస్క్ చైర్మన్ అనసూరి భూనాథాచారి దర్శకత్వంలో రూపొందించిన 'ఓ స్వర్ణకారుని కన్నీటి గాథ' లఘు చిత్ర ప్రదర్శనకు హాజరై మాట్లాడారు.

నగరంలో ప్రతిరోజూ నీరందించాలి

కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): నగరంలో ప్రతిరోజూ నీరు అందించాలని మాజీ మేయర్, బీజేపీ నాయకుడు వై సునీల్‌రావు కోరారు. గురువారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రతిరోజు నిరంతర నీటి సరఫరా కోసం నగర ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు.

7న రాష్ట్రస్థాయి కుంగ్‌ఫూ పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఇంటర్నేషనల్ షావలిన్ కుంగ్‌ఫూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 7న జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్‌లో నిర్వహించనున్న తెలంగాణ స్థాయి కుంగ్‌ఫూ కరాటే చాంపియన్‌షిప్ పోటీల ట్రోఫీలను ఏసీపీ పి వెంకటరమణ ఆవిష్కరించారు. పోటీల నిర్వాహకులు ఎలగందుల శ్రీనివాస్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్థన్ రెడ్డి, వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాల చైర్మన్ గోవిందవరం కృష్ణ పాల్గొన్నారు.